సాగు సమరం



పీబీ దేవంలో వెదజల్లు పద్ధతిలో చేస్తున్న వరి సాగు



సాగుకు అడ్డంకిగా గోదావరి కాలువలో గుర్రపు డెక్క

- అన్నదాతలపై పంట బీమా ప్రీమియం భారం
- 8,500 మంది చెల్లించాల్సినది రూ.1.42 కోట్లు
- మండలంలో 22,500 ఎకరాల్లో రైతుల సాగు సన్నాహాలు

సామర్లకోట: రైతులకు పంట బీమా అండగా ఉండటంతో వారు ధైర్యంగా వ్యవసాయం చేసుకునేవారు. రైతులకు చెందిన పంట బీమా ప్రీమియాన్ని గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వమే చెల్లించింది. దాంతో పంట నష్టం జరిగిన సమయంలో రైతుకు బీమా చేతికి అందేది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పెట్టుబడి సాయం మాట పక్కనపెడితే.. పంట బీమా కూడా రైతుల పైనే భారం వేశారు. ఎన్నికల హామీలలో భాగంగా ప్రతి రైతుకు ఎకరానికి రైతు సుఖీభవ పేరుతో రూ.20 వేలు ఇస్తామని ప్రకటించారు. సార్వా పంట కోతలు పూర్తయినా ఇది అమలు చేయలేదని రైతులు మండిపడుతున్నారు. ప్రస్తుత దాళ్వా సీజన్‌లో సుఖీభవ ఊసే కనిపించడం లేదు.



పి.వేమవరంలో రైతు నారుమడిలో ఈ-కేవైసీ చేస్తున్న వ్యవసాయ సహాయకురాలు

బొండాలకే అధిక ప్రాధాన్యం

మండలంలో ప్రస్తుత దాళ్వా సాగులో బొండాలకు రైతులు ప్రాధాన్యమిస్తున్నారు. 90 శాతం వెదజల్లు పద్ధతిలో సాగు చేస్తున్నారు. రైతుల పంటలకు సంబంధించి ఈ-కేవైసీ చేసే సమయంలో రైతులకు సాగు సర్టిఫికెట్లు అందజేస్తున్నారు. దాని ప్రకారం రైతులు పంట బీమా ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. రైతులు పండించే పంటలో ఎ రకం, ఎంత మంది పండిస్తున్నారో తెలుసుకోవడానికి మాత్రమే ఈ-వైసీ ఉపయోగపడుతుందనే వాదనలు వినిపిస్తున్నాయి. గతంలో ఈ-కేవైసీ అయితే పంట బీమా ప్రీమియం ప్రభుత్వం నుంచి చెల్లింపు ఉండేది.

అడ్డంకిగా గుర్రపు డెక్క

మండలంలో వరి సాగులో చేస్తున్న రైతులు పూర్తిగా గోదావరి కాలువ నీటిపై ఆధారపడుతున్నారు. గోదావరి కాలువలో చానళ్ల ద్వారా పంట కాలువలోకి సాగునీరు అందుతుంది. గోదావరి కాలువలో గుర్రపు డెక్క పెరిగిపోవడంతో సాగుకు కష్టంగా మారుతోందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దమ్ములు, వరి నాట్లు వేసే సమయంలో నీరు ఎక్కువగా కావాల్సి ఉంటుందని చెబుతున్నారు. ప్రతి పంట సాగు సమయంలోను గుర్రపు డెక్కతో సాగు నీటి ఎద్దడి ఏర్పడుతుందని చెబుతున్నారు.

అదనపు భారం

రైతులు పంట బీమాకు సంబంధించి ఎకరానికి రూ.630 ప్రీమియం చెల్లించాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ మేరకు వ్యవసాయాధికారులు బీమా ప్రీమియంపై రైతుల్లో అవగాహన కల్పిస్తున్నారు. దాంతో మండలంలోని 8,500 మంది దాళ్వా సాగు చేసే రైతులపై 22,500 ఎకరాలకు రూ.కోటి 41 లక్షల 75 వేలు భారంగా మారింది.

రైతు ప్రభుత్వం అంటే ఇదేనా!



కూటమి పాలకులు రైతుల ప్రభుత్వమంటూ ఎన్నికల్లో హామీ ఇచ్చి రైతులను మోసం చేశారు. పెట్టుబడి సాయంగా రూ.20 వేలను రైతులకు సుఖీభవ పథకంలో ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం బీమా ప్రీమియం ఎకరానికి రూ.630 రైతులే చెల్లించుకోవాలని చెప్పడం దారుణం. ప్రీమియం చెల్లించకపోతే పంట నష్టం వచ్చే అవకాశం లేదు.

– మలకల సూరిబాబు, ఎంపీటీసీ, పీబీ దేవం

ప్రీమియం చెల్లిస్తేనే పరిహారం



ప్రస్తుత దాళ్వాలో 70 శాతం బొండాలు పండిస్తున్నారు, మిగిలిన రైతులు 1121, 1153, 1156 రకాలను పండించడానికి సిద్ధంగా ఉన్నారు. ప్రసుత్త సీజన్‌లో పంట బీమా చెల్లించిన రైతులకు మాత్రమే పంట నష్ట పరిహారం అందే అవకాశం ఉంది. దీనిని దృష్టిలో ఉంచుకుని రైతులు సకాలంలో బీమా ప్రీమియం చెల్లించాలి. కౌలు రైతు కార్డులు ఉన్న వారికి సాగు సర్టిఫికెట్లు అందజేస్తున్నాం. దాని ప్రకారం బీమా ప్రిమియం చెల్లించాలి.

– ఐ సత్య, మండల వ్యవసాయాధికారి, సామర్లకోట

గత ప్రభుత్వంలో రైతుల తరపున ప్రీమియం ప్రభుత్వమే చెల్లించింది. ఎకరానికి రూ.630 చెల్లించే స్థితిలో రైతులు లేరు. సామాన్య, మధ్య తరగతి రైతులు భూములను కౌలుకు తీసుకుని, ఐదు నుంచి 10 ఎకరాల వరకు సాగు చేస్తున్నారు. దాంతో రూ.మూడు వేల నుంచి రూ.ఆరు వేల వరకు అదనపు భారం పడుతోంది. రైతు ప్రభుత్వం అని కూటమి నేతలు ఎన్నికల్లో ప్రచారం చేసుకోవడంతో, రైతు ప్రభుత్వం అంటే వారిపై లేనిపోని భారం మోపడమా అని అన్నదాతలు విమర్శలు గుప్పిస్తున్నారు.

క్లుప్తంగా

నేటి ఆందోళనను విజయవంతం చేయాలి

పిఠాపురం: విద్యుత్ చార్జీల పెంపునకు నిరసనగా పిఠాపురం విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద శుక్రవారం నిర్వహించే ఆందోళనను విజయవంతం చేయాలని మాజీ ఎంపీ, వైఎస్సార్ సీపీ పిఠాపురం నియోజకవర్గ ఇంచార్జి వంగా గీత పిలుపునిచ్చారు. స్థానిక రాజుగారికోటలో ఉన్న వైఎస్సార్ సీపీ కార్యాలయం నుంచి ర్యాలీగా సబ్ స్టేషన్‌కు చేరుకుని ధర్నా నిర్వహిస్తామన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని, విజయవంతం చేయాలని ఆమె కోరారు.

పంచారామ క్షేత్రంలో ప్రత్యేక పూజలు



పంచారామ క్షేత్రంలోని స్వామివారు

సామర్లకోట: పవిత్ర పంచారామ క్షేత్రమైన బాలాత్రిపుర సుందరి సమేత కుమారారామ భీమేశ్వర స్వామి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మార్గశిర మాసం ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని తెల్లవారుజామున స్వామివారికి అభిషేకాలు, పూజలు చేశారు. అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయంలోని ఉప ఆలయాలలోను పండితులు వేమూరి సోమేశ్వరశర్మ, శ్రీకాకుళపు సత్యనారాయణ మూర్తి, వినయ్, అల్లాకి రాజ్‌గోపాల్‌శర్మ, సన్నిధిరాజు వెంకన్న, భాస్కర్, వేమూరి సోమేశ్వర శర్మ పూజాది కార్యక్రమాలు చేశారు. ఉదయం , సాయంత్రం భక్తులకు ప్రసాదం, మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ జరిగింది.

సచివాలయాల్లో ఎస్సీ జాబితా



గొల్లప్రోలు సచివాలయంలో జాబితాను చూపుతున్న అధికారులు

కొత్తపల్లి: పిఠాపురం నియోజకవర్గంలో ఉన్న గ్రామ, పట్టణ సచివాలయాల్లో గురువారం షెడ్యూల్డ్ కులాల జాబితా సమాచారాన్ని పబ్లికేషన్ చేశారు. సచివాలయాల్లో ఈ జాబితాను రెవెన్యూ అధికారులు అందుబాటులో ఉంచారు. దీనిపై అభ్యంతరాలను జనవరి 6వ తేదీ వరకు గ్రామ రెవెన్యూ అధికారులకు తెలియజేయాలన్నారు.

స్నేహపూర్వకంగా వేడుకలు చేసుకోవాలి



ఎస్సై వెంకటేష్

కొత్తపల్లి: ప్రతి ఒక్కరూ స్నేహపూర్వక వాతావరణంలోనే నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవాలని ఎస్సై వెంకటేష్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ, మంగళవారం అర్ధరాత్రి 12 గంటల వరకూ మాత్రమే వేడుకలు నిర్వహించుకోవాలన్నారు. ప్రధాన రహదారులు, బహిరంగ ప్రదేశాలలో వేడుకలకు ఎటువంటి అనుమతులు లేవన్నారు. మద్యం సేవించి, వాహనాల సైలెన్సర్లు తొలగించి భారీ శబ్దాలతో వాహనాలు నడిపినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వేడుకలలో డీజేలు, బాణసంచా కాల్చడానికి ఎటువంటి అనుమతులు లేవన్నారు. రెస్టారెంట్లలో ప్రభుత్వ నిబంధలను పాటించాలన్నారు. ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించినా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

సహకార సంఘాల అభివృద్ధికి చర్యలు



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

కొత్తపల్లి: కేంద్ర ప్రభుత్వం సహకార సంఘాల అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటోందని సహకార సంఘాల ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల కో–ఆర్డినేటర్ ఎస్ఎల్‌టీ శ్రీనివాస్ అన్నారు. గొల్లప్రోలులో ఉన్న విశాల్ వ్యవసాయ సహకార సంఘ కార్యాలయంలో గురువారం సంఘాల సుస్థిర అభివృద్ధిపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంఘాలను బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలపై రెండు రాష్ట్రాల్లో పర్యటిస్తున్నట్టు వివరించారు. సంఘాల పనితీరును సమీక్షించడానికి క్షేత్ర స్థాయిలో రైతులు, సంఘ సభ్యులు, అధికారులతో చర్చిస్తున్నట్టు తెలిపారు. అనంతరం కేంద్ర ప్రభుత్వానికి నివేదిక అందించనున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం బ్రాంచ్ మేనేజర్ మహేష్, సూపర్‌వైజర్ గోవిందు, సహకార సంఘ కార్యదర్శి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వేణుగోపాల స్వామి కల్యాణం



పిఠాపురంలో వేణుగోపాల స్వామి కల్యాణం నిర్వహిస్తున్న పండితులు



వేణుగోపాల స్వామివారు

పిఠాపురం: పట్టణంలో వేంచేసి ఉన్న వేణుగోపాల స్వామి ఆలయంలో వార్షిక ధనుర్మాస వేడుకల సందర్భంగా మాస కల్యాణాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. యుకేకి చెందిన అప్పకీ మనోహర్, క్రాంతి దంపతుల సహకారంతో స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలను అర్చకులు విజయ జనార్ధనాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పైండా రమాభాస్కర రావు, ఆలయ కార్య నిర్వహణాధికారి నున్న శ్రీరాములు, వేణుగోపాల స్వామి ఆలయ అభివృద్ధి సేవా సమితి అధ్యక్షుడు చెరుకుపల్లి శ్రీనివాసు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించుకోవాలి



కేక్ కట్ చేస్తున్న విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులు



వేడుకల్లో ప్రసంగిస్తున్న సత్యానందం

పెద్దాపురం: మండలంలోని పులిమేరు శాంతివర్ధన విభిన్న ప్రతిభావంతుల పాఠశాలలో గురువారం క్రిస్మస్ వేడుకలు జరిగాయి. శాంతివర్ధన మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు రాయవరపు వీరబాబు, సత్య దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు ఎజీఎం వ్యవస్థాపకులు నంగిన శామ్యూల్ సుదీప్ అధ్యక్షత వహించారు. క్రీస్తు శాంతి ప్రార్థనా మందిరం వ్యవస్థాపకులు నంగిన సత్యానందం క్రిస్మస్ సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా సత్యానందం, ప్రముఖ దైవజనులు కాసా అభిషేక్ (కొండగుంటూరు) మాట్లాడుతూ, ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక భావనను పెంపొందించుకోవాలన్నారు. విభిన్న ప్రతిభావంతులకు సేవలందిస్తున్న వీరబాబు, సత్యను వారు అభినందించారు. క్రిస్మస్ అంటే క్రీస్తును ఆరాధించాలని, ఇప్పుడు హంగూ ఆర్భాటాలకు ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. ఆటువంటి తరుణంలో విభిన్న ప్రతిభావంతుల పాఠశాలలో ప్రార్థనలకు ప్రాముఖ్యం కల్పిస్తూ క్రిస్మస్ వేడుక నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం పాఠశాల విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులతో క్రిస్మస్ కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రాయవరపు సత్య, పాస్టరమ్మలు నంగిన శాంత కుమారి, నంగిన ప్రేమలత, కాసా విశాల, మేరీ, పాఠశాల ఏవో వేణు, సిబ్బంది పాల్గొన్నారు.

వంగవీటి రంగాకు ఘన నివాళులు

కొత్తపల్లి: పేదల జీవితాల్లో వెలుగులు నింపిన మహోన్నత నేత వంగవీటి మోహనరంగా అని స్థానిక నేతలు చింతలపూడి వెంకట రమణ, గణేశుల వెంకన్న అన్నారు. దివంగత నేత వంగవీటి మోహనరంగా వర్ధంతి సందర్భంగా స్థానిక ఊరచెరువు సెంటర్‌లో ఉన్న ఆయన విగ్రహానికి గురువారం పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు.



కొత్తపల్లిలో వంగవీటి రంగా విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు →

పంచారామ క్షేత్రంలో షాపుల వేలం



షాపుల లీజుకు వేలం నిర్వహిస్తున్న అధికారులు

సామర్లకోట: పవిత్రమైన పంచారామ క్షేత్రం వద్ద ఉన్న ఖాళీ స్థలంలో వివిధ రకాల షాపులను ఏర్పాటు చేసుకోవడానికి లీజులు ఖరారైనట్లు ఈఓ భళ్ల నీలకంఠం తెలిపారు. గురువారం సాయంత్రం ఆలయంలో బహిరంగ వేలం నిర్వహించారు. అరటిపండ్లు, కొబ్బరికాయలు విక్రయించుకోవడానికి రూ.6.75 లక్షలకు హెచ్చు పాటదారుని ఖరారు చేశామన్నారు. గత ఏడాది రూ.6.60 లక్షలకు పాట ఖరారైందన్నారు. అదే విధంగా హోటల్, కూల్ డ్రింక్స్ షాపులకు రూ.4.25 లక్షలు ఖరారు చేసినట్టు చెప్పారు. గత ఏడాది ఇది రూ.4.10గా ఉందన్నారు. పండ్లు, ఖర్జూరం విక్రయానికి రూ.1.76 లక్షలకు ఖరారు కాగా, గత ఏడాది రూ.1.05 లక్షలకు పాట జరిగిందన్నారు. ఆవు నెయ్యి, దీపాల విక్రయానికి రూ.3.49 లక్షల హెచ్చు పాట రాగా, గత ఏడాది రూ.2,82 లక్షలుగా ఉందన్నారు. స్కూటర్, కారు పార్కింగ్‌కు రూ.12.10 లక్షలు హెచ్చుపాట ఖరారు కాగా, గత ఏడాది ఇది రూ.9.11లక్షలు ఉన్నట్లు తెలిపారు. ఆలయంలో స్వామివారికి కొట్టిన కొబ్బరి చెక్కలు, పాదరక్షలకు పాటదారులు ముందుకు రాకపోవడంతో వాటిని వాయిదా వేసినట్టు చెప్పారు. దేవదాయ శాఖ తనిఖీదారు ఫణికుమార్ పర్యవేక్షణలో పాటలు జరిగాయి.

ఆరుగురు జూదరుల అరెస్టు

కొత్తపల్లి: పేకాట శిబిరంపై దాడి చేసి ఆరుగురిని ఆరెస్టు చేసినట్టు గొల్లప్రోలు పోలీసులు గురువారం తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం, గొల్లప్రోలు మండలంలోని దుర్గాడ శివారులో పేకాట ఆడుతున్నారని పోలీసులకు సమాచారం అందింది. ఎస్సై రామకృష్ణ తన సిబ్బందితో దాడి చేసి, పేకాట ఆడుతున్న ఆరుగురిని అరెష్టు చేసి, వారి వద్ద నుంచి రూ.1,460 నగదును స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

నవోదయ హాల్ టిక్కెట్ల విడుదల

సామర్లకోట: పెద్దాపురం నవోదయలో ఆరో తరగతిలో చేరడానికి దరఖాస్తు చేసిన వారి హాల్ టిక్కెట్లు విడుదల చేసినట్టు మండల విద్యాశాఖాధికారి వై శివరామకృష్ణయ్య తెలిపారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ, వచ్చే ఏడాది 18వ తేదిన జరిగే ఆరో తరగతి ప్రవేశ పరీక్షకు సంబంధించి హాల్ టిక్కెట్లు ఆన్‌లైన్‌లో సిద్ధంగా ఉన్నాయన్నారు. దరఖాస్తుదారుల రిజిస్ట్రేషన్ నంబరు, పుట్టిన తేదీని నమోదు చేసి హాల్ టిక్కెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు.

కొత్తపల్లి మండల గ్రామ సచివాలయ పంచాయతీ కార్యదర్శులు

కొత్తపల్లి

గ్రామ సచివాలయం	ఫోన్ నెంబర్
ఉప్పాడ- 1	9951422177
ఉప్పాడ-2	6304179606
ఉప్పాడ-3	6976476445
ఉప్పాడ-4	9494464562
కొత్తపల్లి	9949470886
కొమరగిరి-1,2	9492143912
రమణక్కపేట	8185994997
శ్రీరాంపురం	8185994997
కొండెవరం-1	9492834413
కొండెవరం-2	8886384494
మూలపేట	9133666825
నాగులపల్లి-1,2	9493288248
అమీనాబాద్ -1	8555818794
అమానాబాద్-2	8332006890
యండపల్లి-1	9949563505
యండపల్లి-2	9391545575
గోర్స	9392881512
పొన్నాడ-1	9704397769
పొన్నాడ-2	8106235468
కుతుకుడుమిల్లి	9493982629
వాకతిప్ప	9618788873
అమరవిల్లి	9059551199
కొత్తమూలపేట	9666855856
పాత, కొత్త ఇసుకపల్లి	9154403429

కొత్తపల్లి మండలంలో గ్రామ రెవెన్యూ అధికారుల ఫోన్ నెంబర్లు

కొత్తపల్లి:

అమీనాబాద్-1	7386077149
అమీనాబాద్-2	7780567256
గోర్స	9849656965
ఇసుకపల్లి	9849731604
కొమరగిరి-1	9704528158
కొమరగిరి-2	9502081478
కొండెవరం-1,2	9292353211
అమరవల్లి	9603221139
కొత్తపల్లి	99517307454
కుతుకుడుమిల్లి	7382541185
మూలపేట	8520884631
నాగులపల్లి-1,2	9573988008
పొన్నాడ-1	9182201374
పొన్నాడ-2	8179709758
రమణక్కపేట	9603219368
శ్రీరాంపురం	9603219368
ఉప్పాడ-1	9959218940
ఉప్పాడ-2, 3	7901016867
ఉప్పాడ-4	9866866439
వాకతిప్ప	9533535365
యండల్లి-1	9398426606
యండపల్లి-2	9573252965

కొత్తపల్లి మండల అధికారులు

తహసీల్దార్	91542 47464
ఎంపీడీఓ	94401 13090
ఇంజీనీర్	99890 78030
ఎలక్ట్రికల్ ఏఈ	94408 12642
హౌసింగ్ ఏఈ	70939 30455
ఈఓపీఆర్డీ	99489 27333
ఉపాధి హామీ పథకం ఏపీఓ	83744 46378
డ్వాక్రా ఏపీఎం	89788 81622
ఎస్సై	94409 00752
సీఐ పిఠాపురం	94407 96523
వ్యవసాయ శాఖ ఏఓ	83310 56594
కొత్తపల్లి పీహెచ్‌సీ డాక్టర్	99890 69546
నాగులపల్లి పీహెచ్‌సీ డాక్టర్	98497 28671
కొమరగిరి పీహెచ్‌సీ డాక్టర్	92466 90633
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	89858 28380
ఎంఈఓ	92467 34465
ఐసీడీఎస్ సీడీపీఓ	94408 14692
ఇరిగేషన్ జేఈ	83310 75078

సామర్లకోట అధికారుల ఫోన్ నంబర్లు

మున్సిపాలిటీ	
మున్సిపల్ కమిషనర్	98499 05808
మున్సిపల్ మేనేజర్	98499 07118
మున్సిపల్ డీఈ	96769 68282
మున్సిపల్ ఏఈ	98499 07122
మున్సిపల్ ఆర్వో	98499 07120
మున్సిపల్ ఆర్ఐ	90146 00920
మున్సిపల్ టీపీఓ	98499 07123
శానిటరీ ఇన్‌స్పెక్టర్	77024 48282
అకౌంట్స్ ఆఫీసర్	98499 02447
ప్రభుత్వాస్పత్రి	
సూపరింటెండెంట్	80082 88125
పశు సంవర్థక శాఖ ఏడీ	94418 60299
తహసీల్దార్	98499 03876
ఎంఈఓ-1	85558 71069
ఎంఈఓ-2	94410 73418
ట్రాన్స్‌కో ఏడీఈ	94408 12600
ట్రాన్స్‌కో ఏఈ	94408 12634
ట్రాన్స్‌కో ఏఈ రూరల్	94408 12686

పెద్దాపురం సినిమాలు

లలితా స్క్రీన్-1 : పుష్ప-2
లలితా స్క్రీన్-2 : యూ, శ్రీకాకుళం షెరిలక్
వీరభద్ర : మ్యాక్స్
శోభా : ముఫాసా

సామర్లకోట

అనుశ్రీ స్క్రీన్ -1 : ముఫాసా
అనుశ్రీ స్క్రీన్ -2 : యూ
విఘ్నేశ్వర : పుష్పా-2

కరెంటు చార్జీల బాదుడుపై నేడు పోరుబాట

వైఎస్సార్ సీపీ నియోజవర్గ ఇన్‌చార్జి దొరబాబు



దవులూరి దొరబాబు

సామర్లకోట: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు ప్రజలకు అండగా ఉండాలనే లక్ష్యంతో కరెంటు చార్జీల బాదుడుకు నిరసనగా ప్రజల తరఫున, బాధితులతో కలిసి వైఎస్సార్ సీపీ పోరుబాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దవులూరి దొరబాబు తెలిపారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ, నియోజకవర్గానికి చెందిన బాధితులతో కలిసి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుక్రవారం ఉదయం 8.30కు స్థానిక పార్టీ కార్యాలయానికి తరలిరావాలన్నారు. అక్కడి నుంచి ర్యాలీగా సామర్లకోట బ్రౌన్‌పేటలో ఉన్న ఏపీఈపీడీసీఎల్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేసి, అధికారులకు వినతిపత్రం అందజేస్తారన్నారు. ఎన్నికల హామీలో భాగంగా కూటమి నేతలు విద్యుత్తు చార్జీలు పెంచేది లేదని ప్రకటించి, అధికారం చేపట్టాక ప్రజలపై భారం వేశారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికలలో హామీ ఇచ్చిన విధంగా చార్జీల పెంపు నిలిపి వేయాలన్నారు. గృహ వినియోగదారులపై మోపిన రూ.15,485.36 కోట్ల చార్జీల బాదుడును వెనుకకు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్ల ఉచిత విద్యుతు కొనసాగించాలన్నారు. శుక్రవారం నిర్వహించే పోరుబాట కార్యక్రమానికి ప్రభుత్వం దిగి వచ్చే విధంగా ప్రజలు తరలిరావాలన్నారు.

మా భూమికి రక్షణ కల్పించాలి

అధికారులకు రైతుల వినతి

సామర్లకోట: తమ పూర్వీకుల నుంచి వచ్చిన భూమిని దేవదాయ శాఖకు చెందినదిగా చూపుతున్నారని, ఎన్ని పర్యాయాలు తిరిగినా పరిష్కారం కావడం లేదని పీబీ దేవం గ్రామానికి చెందిన ఆరుగురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో పీబీ దేవం గ్రామంలో ఇందిరా గాంధీ సెంటర్‌లో గురువారం నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు తహసీల్దార్ కొవ్వూరి చంద్రశేఖరరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తమ భూమిని రాజమహేంద్రవరంలోని ఉమామార్కండేయ స్వామి దేవస్థానానికి చెందినట్టుగా చూపుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ భూమి ఆన్‌లైన్ కాలేదని మరో ఇద్దరు రైతులు ఫిర్యాదులు చేశారు. రైతుల స్వాధీనంలో ఉన్న ఇటువంటి భూముల సమస్యలను పరిష్కరించడానికి రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసినట్టు తహసీల్దార్ తెలిపారు. భూ సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేస్తున్న సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతుల దస్తావేజుల్లోను, వారి స్వాధీనంలో ఉన్న భూమి మరొకరికి రికార్డు అయితే రీ సర్వేలో మార్పు చేసి, సమస్యలను పరిష్కరిస్తారని వివరించారు. భూములకు సంబంధించిన యధార్ధ పరిస్థితులపై ప్రతి రైతు సహకరించాల్సి ఉంటుందన్నారు. అవసరమైన సమయంలో నోటీసులు ఇచ్చి, రైతులకు న్యాయం చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ వై శ్రీనివాసు, మండల సర్వేయర్ పి.సీతారామాచార్యులు, గ్రామ సర్వేయర్లు టి సాయిరాం, ఎ.సంజీవ్, డి.దినేష్, బి.రామకృష్ణ, రమేష్, వీఆర్వోలు పాల్గొన్నారు.

గంజాయి రవాణాపై ప్రత్యేక నిఘా


ఏలూరు రేంజ్ డీఐజీ అశోక్‌కుమార్



పెద్దాపురం డీఎస్పీ కార్యాలయంలో రికార్డులు తనిఖీ చేస్తున్న డీఐజీ అశోక్‌కుమార్

పెద్దాపురం: ఏపీలో గంజాయి రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని ఏలూరు రేంజ్ డీఐజీ అశోక్‌కుమార్ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం పెద్దాపురం డీఎస్పీ కార్యాలయంలో ఎస్పీ విక్రాంత్ పాటిల్‌తో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దాపురం డివిజన్‌లో గంజాయి కారిడార్‌పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అనుమానిత ప్రాంతాల్లో డ్రోన్ టెక్నాలజీ ఉపయోగించి ఏరియల్ సర్వే ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నామన్నారు. గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అనంతరం డీఎస్పీ కార్యాలయంలో పలు రికార్డులను ఆయన పరిశీలించి సిబ్బందికి సూచనలు ఇచ్చారు. డీఎస్పీ శ్రీహరిరాజు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

ఆలయానికి వంట సామగ్రి అందజేత



అన్నదానానికి దాతలు అందజేసిన వంట సామగ్రి

పెద్దాపురం: కోరిన కోర్కెలు తీర్చే ఇలవేల్పుగా పేరొందిన పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి ఆలయంలో నిత్య అన్నదానం అమలుకు దాతలు వంట సామగ్రిని అందజేసినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ విజయలక్ష్మి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రతి ఆదివారం అమ్మవారి ఆలయంలో భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు చెప్పారు. దీనికి గండేపల్లికి చెందిన దాత పసుమర్తి సావిత్రి ఆర్థిక సహాయంతో అన్నదానానికి అవసరమైన వంట సామగ్రిని అందజేసినట్లు కమిషనర్ తెలిపారు.